


సూర్య 18వ వసంతంలోకి

www.suryaa.com

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శుక్రవారం 24, జనవరి 2025 పేజీలు - 8


# పథకాల అమలు విషయంలో ప్రతిపక్షాలవి అర్థరహిత విమర్శలు

- ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు - రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ
- అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు
- నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రేషన్ కార్డుల, ఇందిరమ్మ ఇళ్ల పై జరుగుతున్న తప్పుడు ప్రచారాల పై ప్రజల్లో అవగాహన కల్పించాలి
- భారీ నీటిపారుదల పౌరసరపాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అర్థరహితమని, ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు అని వారి నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలోజరిగిన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుంది అని అన్నారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగింది అని తెలిపారు. ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఇప్పుడు తాము ఇస్తుంటే ఓర్వా లేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది అని జనవరి 26 నుండి పథకం అమలు అవుతుంది అన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వలన ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల మాదిరి గానే జనవరి 26న మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయి అని తెలిపారు. ప్రజలు ఎవరు అధైర్య పడవద్దు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి అని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల జీవితాలలో వెలుగులు నింపాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేషన్ కార్డు లో పేరు ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు కేజీల సన్న బియ్యం ఏమైనా ఉన్నట్లు తెలిపారు. ప్రజా పాలనలో ప్రజావాణిలో ఈ సేవలో పథకాల కోసం దరఖాస్తు చేసుకొని లిస్టులో పేరు రాకపోతే ఆందోళన చెందవద్దని మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని,

మిగతా 2లో



# ఆర్టిజన్స్‌ను వెంటనే కన్వర్షన్ చేయాలి

## ట్రాన్స్‌కో సీనియర్ నాయకులు మాదరి యాదయ్య డిమాండ్

నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్స్ కార్మికులను అర్హతలను బట్టి వెంటనే రెగ్యులర్ పోస్ట్‌లోకి కన్వర్షన్ చేయాలని ట్రాన్స్‌కో సీనియర్ నాయకులు మాదరి యాదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ నల్గొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ట్రాన్స్‌కో సీనియర్ నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ సంస్థలు 18 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులైన ఆర్టిజెన్సును కన్వెన్షన్ వెంటనే చేసి రెగ్యులర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ కో కన్వీనర్ పి.శేఖర్ రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న ఆర్టిజెన్సును కన్వర్షన్ చేసి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ పర్మినెంట్ చేస్తానని చెప్పారని, ట్రేడ్ యూనియన్, విద్యుత్ సంస్థను కలిపి అగ్రిమెంట్ చేసుకొని 2017లో విలీనం చేసి ఆర్డర్ ఇచ్చారని తెలిపారు. మరుసటి రోజు కొంతమంది కోర్టులో కేసు వేశారన్నారు. నేస్తారం 2018లో అనుకూలంగా తీర్పించారని ఆయన పేర్కొన్నారు. ఆర్టిజన్స్ను కన్వెన్షన్ చేస్తూ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. రిలే నిరాహార దీక్షలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పి మురళి, పూతపాక విజయ్ కుమార్, మైల సైదులు,గుండ్ల లింగారెడ్డి, జలీల్, రాజేష్, లింగస్వామి, రాయల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయి

## రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్



*నల్గొండ జిల్లా బ్యూరో*

అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనిత రామచంద్రన్ అన్నారు. ప్రజా పాలన గ్రామసభలలో భాగంగా గురువారం ఆమె నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, పెద్దకాపర్తిలో నిర్వహించిన గ్రామ సభకు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించేందుకు ప్రజా పాలన గ్రామసభలను నిర్వహిస్తున్నదని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని నిరుపేద కూలీలు 2023- 24లో ప్రతినెల 20 రోజులు పని చేసిన ఉంటే రెండు విడుతలుగా 6000 చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు రేషన్ కార్డులు లేని వారికి, అలాగే కార్డులలో ఎవరి పేరైనా చేర్చాల్సి వస్తే దరఖాస్తు చేసుకున్న, అర్హతను ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటివరకు ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోనట్లయితే గ్రామ సభలలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, గతంలో దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రజా పాలన, మీసేవ, గ్రామసభల్లో ధరకాస్తూ చేసుకున్న వారందరికీ, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు వస్తాయని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల లోభాగంగా గతంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ వస్తాయని,

మిగతా 2లో

# జాన్‌పహాడ్ దర్గా గంధం ఊరేగింపుకు సిద్ధంగా ఉండాలి

## అధికారులు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి : జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : జాన్‌పహాడ్ దర్గా గంధం ఊరేగింపు ఉన్నందున అధికారులు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయం నుండి వెబెక్స్ ద్వారా సంబంధిత అధికారులతో విసి నిర్వహించారు. నేడు, రేపు (24, 25) తేదీలలో భక్తులు అధికంగా వస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అన్ని సౌకర్యాలు కల్పించాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. విద్యుత్ నిరంతర సరఫరా ఉండాలని, పంచాయితీ సిబ్బంది దర్గా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, భక్తులు అధిక సంఖ్యలో వస్తారని పోలీసు బందోబస్తు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద వైద్యులు 24గంటలు అందుబాటులో ఉండాలన్నారు. ఉర్సు కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు.



# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## గ్రామీణ ప్రాంత ప్రజలకు టెలి మెడిసిన్ సేవలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఆర్ ఎక్స్‌పర్ట్ టెలిమెడిసిన్ హైదరాబాద్ సంస్థ వారు చింతపల్లి సాయిబాబా గుడి సన్నిధిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికి ఉచితంగా షుగర్, బీపీ తో పాటు టెలిమేడిసిన్ సౌకర్యంతో డాక్టర్ సంప్రదింపులు, మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయిబాబా గుడి ట్రస్టు సభ్యులు పుల్లారెడ్డి, శ్రీనివాస్, ఆర్ ఎక్స్‌పర్ట్ సిబ్బంది ఆనంద్ బాబు, రవిచంద్ర, విశ్వశాంత్ రెడ్డి, శ్రీహర్ష, చక్రవర్తి, దిలీప్ పాల్గొన్నారు.

# అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం సూర్య రిపోర్టర్ పోల అశోక్ తల్లి ఈ మధ్యనే చనిపోయింది. గురువారం వారి కుటుంబ సభ్యులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానన్నారు. మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్, అంగిరేకుల గోవర్ధన్, ఊరే లక్ష్మణ్, మాస భాస్కర్, హరినాయక్, నర్సిరెడ్డి, గోవిందు, వెంకటయ్య, పోల శేఖర్, పోల శ్రీనివాస్, హరీష్ ఉన్నారు.

# ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారోత్సవం

హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఉమ్మడి అనుమల మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారోత్సవం జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పసుపులేటి కృష్ణ అధ్యక్షతన శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్స్ హాలియాలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనుమల మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా నాగరాజు యాదవ్, ఉపాధ్యక్షులుగా అనుముల మండలానికి సంబంధించి రేఖ శ్రీరామ్ యాదవ్, తిరుమల సాగర్ మండలానికి సంబంధించి గడ్డమీది నాగార్జున, ప్రధాన కార్యదర్శిగా కట్ల రామంజి, కోశాధికారిగా యడవల్లి గురు, కుటుంబ భరోసా ఇంచార్జిగా కుర్ర విజయ నాయక్, కార్యవర్గ సభ్యులుగా గోపిశెట్టి మహేష్, మునినాయక్, భూరం పవన్, అనుముల శంకర్, నీల మల్లయ్య, పాతనబోయిన సురేష్, బూడిద బ్రహ్మం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమా నికి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు ఫోటోగ్రాఫర్లు అందరూ పాల్గొనడం జరిగింది.



# అర్హులైన దివ్యాంగులకు ఆర్థిక ప్రోత్సాహక పథకం

## ఎకనామిక్ రిహాబిలిటేషన్ స్కీం కింద ఋణాలు

కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులకు ఆర్థిక ప్రోత్సాహక పథకం ఎకనామిక్ రీహాబిలిటేషన్ స్కీం కింద జిల్లలో గల దివ్యాంగులకు జీవనోపాధి అవకాశాలను కల్పించడం కొరకు ఋణాలు బ్యాంకుతో సంబంధం లేకుండా 100 శాతం రాయితీతో 50 వేల చొప్పున మంజూరు చేస్తున్నట్లు సంబంధిత జిల్లా శాఖ అధికారులు గురువారం ప్రకటనలో తెలిపారు. మంజూరీ నిమిత్తం అర్హులైన దివ్యాంగులు టీజీవో బిఎంఎంఎస్, సిజిజి, జిఓవి, ఇన్ వెబ్ సైట్ నందు ఈ నెల 23 వ తేది నుండి 02.02.2025 లోపు దరఖాస్తు చేసుకొన వలసినదిగా జిల్లా సంక్షేమ అధికారి, మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి నరసింహారావు కోరారు. 40 శాతం, అంత కంటే ఎక్కువ వైకల్యం ఉన్న మెడికల్ బోర్డ్ చేత పర్సనల్ విత్ డిసిబిలిటీగా ధృవీకరించబడి ఉండాలని, 21 నుండి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, కుటుంబం యొక్క వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.00 లక్షలు మించకుండా ఉండాలన్నారు. అభ్యర్థులు వికలాంగుల సంక్షేమ శాఖ లేదా మరే ఇతర విభాగం లేదా ఏదైనా ప్రభుత్వ సంస్థ నుండి గత 5సంవత్సరాలలో సబ్సిడీని పొందకూడదనీ, 5 సంవత్సరాల్లో ఒక ఇంటి పట్టు ఒకే స్వయం ఉపాధి పథకానికి పరిమితం అవుతుందని తెలిపారు. సాంకేతిక అర్హతలు లేదా సంబంధిత అనుభవం ఉన్న అభ్యర్థులు కార్యాచరణకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయి

(మొదటిపేజీ తరువాయి)

ఎవరైనా దరఖాస్తు చేసుకోనట్లయితే తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం గుర్తించిన అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కింద ఇండ్లు, ప్లాట్లు, రాళ్లు, రప్పలు, కొండలు ఉన్న భూములకి రాదని, సేద్యం చేసే వ్యవసాయ యోగ్యమైన భూమికి వస్తుందని ఇవన్నీ నిరంతర ప్రక్రియ అని, ఈ నెల 26 నుండి ఈ నాలుగు పథకాలను అందించడం జరుగుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, తదితర పథకాల కింద గ్రామ సభలలో చదువుతున్న జాబితా ఖరారు అయినది కాదని స్పష్టం చేశారు. ప్రజా పాలన, ప్రజావాణి, కులగనన, గ్రామసభల ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే చదవడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటివరకు తెలంగాణ వ్యాప్తంగా ఏ ఒక్కరికి రేషన్ కార్డు కానీ, ఇందిరమ్మ ఇండ్లు గాని మంజూరు చేయలేదు అన్నారు. కాబట్టి ప్రజలు ఎవరు అపోహలకు గురికా వద్దన్నారు. రేషన్ కార్డులకు కూడా ఇది వరకే ఈ సేవ, ప్రజా పాలన, మండలాలలో సమర్పించిన దరఖాస్తులు, ప్రస్తుతం కొంతమంది గ్రామసభల్లో కూడా ఇస్తున్నారని వాటిని స్వీకరిస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. గ్రామసభలు అయిపోయిన తర్వాత కూడా వీటికి దరఖాస్తు చేసుకోవచ్చని, ఎంపిడిఓ కార్యాలయం లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా స్థలం వేరే చోట ఉండి దరఖాస్తు దారువేరే చోట ఉన్నట్లయితే స్థలమున్నచోటికి దరఖాస్తు బదలాయింపు చేయడం జరుగుతుందని, ఈ పథకాలను నిరంతరం కొనసాగుతాయన్నారు. ఈనెల 21 నుండి 24 వరకు మాత్రమే గ్రామసభలు నిర్వహిస్తామని, ఇది చివరి అవకాశం కాదని వెల్లడించారు. అనంతరం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, జిల్లా కలెక్టర్లు చిట్యాలలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# పథకాల అమలు విషయంలో ప్రతిపక్షాలవి అర్థరహిత విమర్శలు

(మొదటిపేజీ తరువాయి)

రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించింది కానీ ఎవరికి ఇవ్వలేదన్నారు. తమ ప్రభుత్వం ఇందిరమ్మ భరోసా కింద కచ్చితంగా ఇల్లు ఇస్తుందని తెలిపారు. రైతులకు మేలు చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. వర్షాకాలంలో పండిన పంట దేశ చరిత్రలోనే రికార్డు అని, వేసవిలోనూ అదే పంట రాబోతుందని, తన దానానికి వేసవిలోనూ బోనస్ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచులు ఎర్నేని వెంకట రత్నం బాబు, పారా సీతయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరావు, చింతలపాటి శ్రీనివాసరావు, జబ్బార్, అల్తాఫ్ హుస్సేన్, నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ ఎస్కే బషీర్, అన్ని మండలాల అధ్యక్షులు సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు స్థానిక కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు కుట్టుమిషన్లు, సైకిళ్ల పంపిణీ





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని 4వ వార్డులో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 4వ వార్డు కౌన్సిలర్ సీసా విజయలక్ష్మీ కృష్ణ పేద మహిళలకు కుట్టుమిషన్‌లు, పేద విద్యార్థినిలకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్ హాజరై కుట్టు మిషన్ లు, సైకిళ్లు అందజేశారు. రోటరీ క్లబ్ ఎన్నో ఏళ్లుగా పేదలకు సేవ కార్యక్రమలు చేస్తుందని ప్రతి నిత్యం మరిన్ని సేవ కార్యక్రమాలు చూస్తామని తెలిపారు. రోటరీ క్లబ్ సభ్యులు. ఈ కార్యక్రమంలో ఈ రోటరీ క్లబ్ యాదగిరిగుట్ట అధ్యక్షుడు డికొండ వెంకటేష్, సభ్యులు అశోక్,సుధీర్, యాదగిరిగుట్ట మున్సిపల్ చెర్మెన్ ఎరుకల సుధ హేమేందర్, మున్సిపల్ కమిషనర్ అజయ్ పలువురు ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అందరికీ అందాలన్న సంకల్పంతో గ్రామసభలు

## ఏఎంసీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించడం జరుగు తుందని ఏఎంసీ చైర్మన్ గిరిధర్ రెడ్డి అన్నారు. గురువారం చందుపట్ల గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడినారు. రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఈ నాలుగు పథకాలో పేర్లు లేని వారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చు ప్రతి పేదవారికి లబ్దిచేకుర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్ ఐ వహీద్, ఎంపీడీవో ఇబ్రహీం, ఏఈ అఖిల్, ఏపీఓ వెంకన్న, ఏఈఓ అయేషా, కార్యదర్శి బద్దం ఉమా, రాజేష్,మార్కెట్ డైరెక్టర్ కొమ్ము వెంకన్న, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల సుమతి వెంకన్న యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తీకుల్ల సుధాకర్ రెడ్డి, మామిడి వెంకన్న, కొమ్ము అంజయ్య తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



మోత్కూర్, మేజర్ న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ఫిబ్రవరి 8, 9, 10 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ, వాలీ బాల్ క్రీడోత్సవాలు, ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సాంస్కృతిక కార్యక్రమాల పోస్టర్లను గురువారం ఎమ్మెల్యే మందుల సామేల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనర్సింహారెడ్డి, ఇన్ ఛార్జ్ ఎంఈఓ గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కంచర్ల యాదగిరి రెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, నాగేష్,శ్రీ రాములు, జయశ్రీ, ప్రమీల, బుర్ర శ్రీనుతో పాటు వివిధ పాఠశాలల యాజమాన్య బృందం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్, గొలుసుకట్టు మార్కెటింగ్ యాప్‌లతో

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఆన్‌లైన్, గొలుసు కట్టు, మల్టీ లెవెల్ మార్కెటింగ్‌ల పేరుతో మోసాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, గొలుసు కట్టు వ్యాపారాల జోలికి ప్రజలు వెళ్లి మోసపోవద్దని తుంగతుర్తి సర్కిల్ సీఐ శ్రీను నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు అంటూ మోసపూరిత ప్రచారాల పట్ల, ఈజీ మనీ ఆశలో పడి మోసపోవద్దని అన్నారు. కొన్ని గంటల్లో,ఒక రోజులోనే, వారం రోజుల్లోనే రెట్టింపు నగదు ఇస్తానంటూ, ఆన్లైన్ ట్రేడింగ్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయంటూ,ఆశావాహులకు ఎర వేస్తున్నారని, ఆన్లైన్ ట్రేడింగ్, గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో అమాయక ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్నారని,వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.స్టూడెంట్స్,రిటైర్డ్ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేస్తూ ఆకట్టుకునే ప్రకటనలతో,నమ్మిస్తూ కంపెనీలలో పెట్టుబడి పెట్టిన సంవత్సరానికి రెట్టింపు అవుతుందని,తమ కంపెనీ మెంబర్‌గా జాయినై వాటిని అమ్మితే లక్షలు సంపాదించుకోవచ్చు అని మాయమాటలు చెప్పి జాయిన్ చేయించడం జరుగుతుందన్నారు. ప్రొడక్ట్స్, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు,క్రిప్టో కరెన్సీ తో పాటు ఎడ్యుకేషన్ కు సంబంధించిన మల్టీ లెవెల్ మార్కెటింగ్ సెమినార్లు పెట్టి లక్షలాది మందిని బురిడీ కొట్టిస్తున్నారని అన్నారు.సైబర్ నేరగాళ్లు కొన్ని వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేసి అందులో మిమ్మల్ని ఆడ్ చేసి ఆ గ్రూపులో ఉన్న మిగతా సభ్యులు చాలా డబ్బులు గెలుచుకున్నట్లుగా మెసేజ్ లు, స్క్రీన్ షాట్లు పెడుతూ మిమ్మల్ని నమ్మించడానికి ప్రయత్నం చేస్తారని తెలిపారు.చాలామంది విదేశాల్లో ఉండి మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను ఒక రాకెట్‌గా నడుపుతున్నారని, భారీ లాభాలతో పాటు లగ్జరీ కార్లు, ఫారెన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వల పన్నుతారని తెలిపారు.సోషల్ మీడియాలో మోసపూరిత ప్రకటనలు చూసి కొన్ని సంవత్సరాలుగా కష్టపడి సంపాదించిన సొమ్మును అనాలోచితంగా అత్యాశకు పోయి గుర్తు తెలియని యాప్‌లలో పెట్టుబడి పెట్టి మీ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసుకోవద్దని సూచించారు. అనుమానాస్పద ప్రకటనలు,వెబ్ లింకులు,ఏపీకే ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దని, ఆర్థిక మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, జిల్లా సైబర్ వాట్సాప్ నెంబర్ 8712672222 ద్వారా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మహేంద్రనాథ్,ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలి

## కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నూతనకల్, మేజర్‌న్యూస్ : ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సిపిఐఎం రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో సభకు విరాళాలను సేకరించి మాట్లాడారు.నేడు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అమర జ్యోతి తుంగతుర్తి మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెం నుండి ప్రారంభమై 25న జరిగే రాష్ట్ర మహాసభ వద్ద కు చేరుతుందని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పార్టీ మహాసభలకు ప్రతి ఒక్కరు ఆర్థికంగా సహకరించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని, పరిపాలనకు వచ్చి ఏడాది దాటిన ఏ ఒక్క పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు చెయ్యలేదని,నిరంతరం జాప్యం చేస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. ప్రజా పోరాటాలను బలోపేతం చేసే ఉద్దేశంతోనే మహాసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి మహాసభలకు సిపిఎం పార్టీ అభిమానులు,మేధావులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి,సిఐటియు మండల కార్యదర్శి బొజ్జ శ్రీనివాస్, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు పోలెపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఇందిరమ్మ కమిటీలో సభ్యులుగా నియమాకం

## – అక్రమ పద్దతిలో కుటుంబ సభ్యులను అర్హులుగా గుర్తించి అనేక అవకతవకలకు పాల్పడిన సభ్యులు



దామరచర్ల, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని ఇర్కిగూడెం గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ ప్రజలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీగా ఏర్పడి లబ్ధిదారుల ఎంపికను వారి కుటుంబ సభ్యుల నుండి అర్హులుగా గుర్తించడం జరిగినది. ఇందిరమ్మ కమిటీలో ఉన్నవాళ్లకే మంజూరైన జాబితాలో ఉన్నవి అని ప్రజలు అధికారులను నిలదీయడం జరిగింది.భూమి ఉన్న వారికి రేషన్ కార్డు, ఆత్మీయ భరోసాపై సర్వత్రా విమర్శలు తెలియజేస్తూ మిర్యాలగూడ సబకలెక్టర్‌కి మరొకసారి నిజమైన అర్హులను గుర్తించుట కొరకు సర్వే చేసి అధికారులను గుర్తించాలని గురువారం ఇర్కిగూడెం గ్రామప్రజలు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దాంతో పాటు ఇదే అంశంపై నల్లగొండ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గత 10 సంవత్సరాలుగా కిరాయి ఇంట్లో నివాసం, 2024లో మూడు నెలలు ఉపాధిహామీ పనుల నిర్వహణ ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ ఇందిరమ్మ భరోసాలో అర్హుల జాబితాలో పేర్లు లేకపోవడంతో పలువురు ఆందోళన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాల కార్యక్రమం పేదవారికి అందనిద్రాక్షలాగా మారిందని సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ఇందిరమ్మ పాలన చేయాలని మంచి ఉద్దేశంతో సిఎం రేవంత్‌రెడ్డి సంక్షేమ పథకాల రూపకల్పన చేశారు. పథకాలు పేదవారికి అందాలంటే అధికారుల పనితీరుపై ఆధారపడి ఉంటుందని పలుమార్లు సిఎం ఉన్నతాధికారులతో రాష్ట్రంలోని పేదవాళ్ల లబ్ధిదారుల జాబితాకై అనేకసార్లు సమావేశం అయ్యారు. ఏదీ ఏమైనా ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడిన అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై గ్రామాల్లోని లబ్ధిదారులను గుర్తించడంలో పలుచోట్ల విఫలమైనట్లు ప్రతిపక్షం వారు విమర్శలు విమర్శలు చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆరుగ్యారుంటీల పథకాల పేరుతో ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆనాడు దరఖాస్తులు లబ్ధిదారుల నుండి సేకరించారు.గ్రామాలలో ఈ నెల 21న ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ ఇందిరమ్మ భరోసా, నూతన రేషన్‌కార్డుల పంపిణీపై జరిగిన సర్వేలో పేదవారి పేర్లు రాక అవకతవకలు జరిగాయని నిరుపేద ఎస్సీ కులానికి చెందిన అసహనం వ్యక్తం చేశారు. గురువారం ఇర్కిగూడెం గ్రామ ఇంచార్జి ఏఈ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ఆత్మీయ ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు జాబితాలో వెల్లడించిన సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల సెలక్షన్ కమిటీ నియామకంతో లబ్ధిదారుల అర్హుల జాబితా పారదర్శకంగా నియామకం జరగలేదని పలువురు గ్రామప్రజలు విమర్శలు చేశారు. ఉపాధిహామీ జాబ్ కార్డు ఉండి 2024లో కూలీ పనిచేసిన ఆధారాలు ఉన్నప్పటికి ఆత్మీయ భరోసాలో పేరు రాకపోవడం చాలా దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదీ ఏమైనా ఇప్పటికైనా నిజమైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నండి ప్రజాపాలన పేదవారి పక్షం అన్న మాటలకు కట్టుబడి పార్టీలకు అతీతంగా నిజమైన పేదవారికి న్యాయం జరగాలని పేదప్రజలు కోరుతున్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

## లారీ ఢీకొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి



చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండల కేంద్రంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది కోదాడ – జడ్చర్ల జాతీయ రహదారిపై హుజూర్నగర్ నుండి కోదాడ వైపు వెళుతున్న, ఏపీ 31, టిఎఫ్, 07 89,గల హెచ్ పి పెట్రోల్ ట్యాంకర్, కోదాడ నుండి బేతావోలు క్రాసింగ్ రోడ్డు వద్ద, టీఎస్, 4097 గల టీవీఎస్ వాహనం పై జెర్రిపోతుల గూడెం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ మహమ్మద్ ఖాసిం (70) రోడ్డు క్రాస్ చేస్తుండగా లారీ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడ మృతి చెందాడు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సిపిఎం తెలంగాణ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




చిలుకూరు, మేజర్‌న్యూస్ : స్థానిక చిలుకూరు మండల కేంద్రంలో మహాసభల పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మెదర మెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జనవరి 25 26 27 తేదీల్లో సంగారెడ్డి పట్టణంలో జరిగే తెలంగాణ సిపిఎం నాలుగవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి ఈ మహాసభలు 25న భారీ బహిరంగ సభ ర్యాలీ ప్రదర్శన జరుగుతున్నది ఈ బహిరంగ సభకు సిపిఎం బులిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్ వృధాకరత్ బివి రాఘవులు హాజరవుతున్నారు ఈ మహాసభలో కార్మిక కర్షక రైతు ప్రజా సమస్యలపై ఉద్యమాలు రూపొందించడం కోసం శిక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జె.నరసింహారావు నాగేటి రాములు పిల్లి వీరమల్లయ్య, నాగటి నాగయ్య, తురక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్‌ను ఆకస్మిక తనిఖీ



చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని గురువారం నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డిఆర్ కే మైకేల్ బోసు సందర్శించడం జరిగింది. అప్పు చెల్లించని లోన్స్ వివరములను క్షుణ్ణంగా పరిశీలించి సంఘంలో అప్పు తీసుకున్నటువంటి ప్రతి రైతు కచ్చితంగా ఇన్ టైంలో లోన్స్ చెల్లించాలని అలా చెల్లించడం మూలంగా ఎటువంటి అపరాధ వడ్డీలు పడకుండా ఉంటాయని రైతులకు వివరించడం జరిగింది. సంఘ యొక్క రికార్డ్స్‌ని పరిశీలించి సంతృప్తి చెందారని సంఘ చైర్మన్ అలసగానీ జనార్దన్ తెలిపారు, జిల్లా అధికారి మైఖేల్ ను శాలువా కప్పి సత్కరించి జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ సేల్ ఆఫీసర్ ఎస్కే జాన్ పాషా, బ్రాంచీ మేనేజర్ కృష్ణ, పిల్డ్ ఆఫీసర్ రామకృష్ణ, సంఘ కార్యదర్శి లక్ష్మీనారాయణ, సంఘ డైరెక్టర్ కస్తూరి సైదులు, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటి కాలిపై నిల్చుని రైతుల నిరసన

రాజపేట, మేజర్‌న్యూస్ : కాలేశ్వరం జలాల్లో భాగంగా మల్లన్న సాగర్ 15వ ప్యాకేజీ ద్వారా రాజపేట మండలంలోని గొలుసు కట్టు చెరువులు నింపాలని రైతులు ఐదు రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు.గురువారం ఒంటికాలిపై న నిల్చుని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన రైతులు మాట్లాడుతూ. అయ్యా బీర్ల ఐలయ్య మీరు గతంలో తన సొంత నిధులతో కాలువలు తవ్వించి రాజపేట మండలో ని అన్ని చెరువును నింపి శాస్యశ్యామలం చేస్తామని చెప్పిన హామీ ఇంతవరకు అమలు కాలేదని, పశువులకు తాగడానికి నీరు కూడా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజపేట మండలంలోని పొట్టి మర్రి వాగు ద్వారా నీరు క్రిందకు పోతున్న రాజపేట మండలానికి ఎటువంటి ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజంపేట మండల రైతులపై దయచూపి 6 కిలోమీటర్ల కాలువని తవ్వించి గొలుసు కట్టు చెరువు నింపాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సాధన రైతు జేఏసీ మండల కన్వీనర్ ఎర్ర గోకుల జశ్వంత్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి రైతులు గుంటి బీరప్ప, కాకల్ల కమలాకర్ ,గొడుగు బాలయ్య, మహేందర్ రెడ్డి, బోనాల వెంకటయ్య మరియు మల్ల గూడెం, కుర్రారం, దూది వెంకటాపురం,రేణికుంట, సింగారం గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కంకణాల



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గొడుకొండ్ల ,మాల్ .యస్.యస్ పంక్షన్ హాల్‌లో జరిగిన చాట రామకృష్ణ - మమత కుమారుడు పృథ్వి పుట్టిన రోజు వేడుకలో బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల. వెంకట్ రెడ్డి హాజరై చిరంజీవిని ఆశీర్వాదించారు. ఆయన వెంట నక్కనమోని శ్రీను, చాట మల్లేష్, శ్రీకాంత్ తదితరులున్నారు.

# ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల గురించి కాదు...!

## - ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు, కుర్మేడు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొన్నారు. ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలు కార్యక్రమాల అమలుపై గ్రామస్థులతో చర్చించి, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. గ్రామంలోని ఆడబిడ్డల భద్రత, శ్రేయస్సు కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కల్పించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఆత్మీయ భరోసా పథకం ద్వారా వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలియజేశారు. అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తామని చెప్పారు. రేషన్ కార్డుల ద్వారా వారికి నిత్యావసర వస్తువుల సరఫరా చేయడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపర్చాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఇండ్లకు అర్హత పొందిన పేద కుటుంబాలకు, గృహాల కల్పనలో ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఇంటి పథకాలను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలతో నేరుగా మాట్లాడటం ద్వారా పాలనలో పారదర్శకత, బాధ్యతాయుతమైన విధానాలను పటిష్ఠం చేయాలని తన ఉద్దేశాన్ని వ్యక్తం చేశారు. రైతుల సమస్యలు, వారి అవసరాలపై చర్చించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం వింజమూరు గ్రామానికి చెందిన యాచారం హన్మంతు ఇటివల కాలంలో మరణించిన విషయం తెలుసుకొని నేడు వారి దిశదినకర్మ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మాజి జడ్పీటీసీ మాస. మంజుల భాస్కర్, హరి నాయక్, మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, మాజి వైస్ ఎంపీపీ .యాది గౌడ్, మాజి సర్పంచ్ యాదగిరి, ఊరే లక్ష్మణ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, నర్సిరెడ్డి, రమేష్, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, తహిసిల్దార్, ఎంఈఓ, పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్లు, అధికారులు పాల్గొన్నారు.



# ఆలయంలో నిత్యారాధనలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి అర్చకులు హారతి నివేదించారు. ఉత్సవ మూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 14,99,455.

# విద్యార్థి భవిష్యత్‌కి పదవ తరగతి ఫలితాలే పునాది

## జ్ఞానాన్ని పెంపొందించుకొని ప్రయోజకులు కావాలి

## పాఠశాలలో అసౌకర్యాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్



చివ్వెంల, మేజర్‌న్యూస్ : విద్యార్థి భవిష్యత్‌కి పదవ తరగతి ఫలితాలే పునాదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. గురువారం మధ్యాహ్నం సూర్యాపేట జిల్లా, చివ్వెంల మండలం చందుపట్ల బి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పాఠశాలల్లోని స్టాఫ్ రూమును పరిశీలించిన అనంతరం పాఠశాలలోని తరగతి గదులను సందర్శించారు. పదవ తరగతి గదిలో జరుగుతున్న తెలుగు క్లాస్‌ని సందర్శించి విద్యార్థులతో కొత్తబాట అనే 4వ పాఠాన్ని దివ్యశ్రీ, నవీన్ చేత చదివించారు. అనంతరం విద్యార్థులు రాసిన నోట్‌పుస్తకాలను వారి చేతి రాతను పరిశీలించి పరీక్షల్లో హ్యాండ్‌రైటింగ్ మంచిగా వ్రాసేలా చూసుకోవాలని సూచించారు. పదవ తరగతి వార్షిక పరీక్షలకు ఇంకా ముప్పై రోజులు మాత్రమే ఉన్నందున బాగా కష్టపడి చదువాలని మంచి మార్కులు తెచ్చుకొని పాఠశాలకి మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష వ్రాసే విధానాన్ని విద్యార్థులకు తెలుపాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు జరగకపోవటంపై ప్రధాన ఉపాధ్యాయుడు బి శ్రీనివాస్‌ని, సంబంధిత ఇంజనీరింగ్ అధికారిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజులలో పనులు పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటానని ఆదేశించారు. తదుపరి స్టోర్‌రూమ్‌ని, మెను రిజిష్టర్, హాజరు పట్టికను పరిశీలించారు. పిల్లల కొరకు తయారు చేసిన మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ విద్యార్థులతో ముచ్చటించారు. సోమ, బుధ, శుక్రవారాలలో గుడ్లు పెడుతున్నారా అని అలాగే మెనూ ప్రకారం రోజువారీ కూరలు చేస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి పదవ తరగతి పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని అందు కొరకు ఉదయం, సాయంత్రం స్టడీఅవర్స్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు ఏదైనా సబ్జెక్టులో వెనుకబడి ఉంటే ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికి సంక్షేమ ఫలాలు

## గ్రామసభలో జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్

చివ్వెంల, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి ఒక్క సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందరికి అందించేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంలో భాగంగా గురువారం చివ్వెంల మండలం బండమీది చందుపట్ల గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న గ్రామసభలలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల పేర్లు వెల్లడిస్తున్నారని, ఆ వివరాలు ఫైనల్ కావన్నారు. ప్రజాపాలనలో, మీసేవ ద్వారా, ప్రస్తుతం జరుగుతున్న గ్రామసభలలో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్జిదారుల దరఖాస్తులు పరిశీలించి ఫైనల్ జాబితా ప్రకటిస్తామని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న గ్రామసభలలో సంక్షేమ పథకాల ముసాయిదా జాబితాలో తమ పేర్లు రాలేదని ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. ప్రస్తుతం గ్రామసభ పేర్లలో రాష్ట్రంలో వివిధ రకాల సంక్షేమ పథకాల కోసం అర్హులైన లబ్ధిదారుల నుండి నిరంతరం దరఖాస్తు స్వీకరిస్తూనే ఉంటామని తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసే సమయంలో కొందరు ప్రజలు వారికి ఏ సంక్షేమ పథకం కావాలో దానికి టిక్ చేయలేదని అయినప్పటికి వారందరూ కూడా సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసిన జాబితాను అధికారులు క్షుణ్ణంగా పరిశీలన చేస్తారని తెలిపారు. సంక్షేమ పథకాలు అందించే విషయమ్మై ప్రజలకు ఎటువంటి అనుమానాలు ఉన్న మండల కార్యాలయంలో, జిల్లా కార్యాలయాలలో అధికారులు పరిష్కరిస్తారని ప్రకటించారు. ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని అందజేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి విడతలవారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందేలా చర్యలు చేపడతామన్నారు. అనంతరం చందుపట్లలో కొందరు లబ్ధిదారుల సమస్యలు విని సమాధానాలు తెలిపారు. గ్రామానికి చెందిన ఒకరు తాను ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నానని తన పేరు జాబితాలో రాలేదని పేర్కొనగా ప్రస్తుతం జరుగుతున్న గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను కూడా పరిగణలోకి తీసుకోనున్నట్లు తెలిపారు. చందుపట్ల (బి) గ్రామం తనకు ఇష్టమన్న కలెక్టర్, తాను వ్యక్తిగతంగా ఒకసారి గ్రామాన్ని సందర్శించినట్లు పేర్కొన్నారు. ఇక్కడ ప్రజలు చైతన్యవంతులని ఇక్కడ యువత చదువుతోపాటు వ్యాపార రంగాలలో ముందుండడం అభినందనీయమన్నారు. చందుపట్ల గ్రామాన్ని సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ సిహెచ్ కృష్ణయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా రవాణాశాఖ అధికారి జి.సురేష్ రెడ్డి

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : రోడ్లపై జరిగే వాహనాల ప్రమాదాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులు రోడ్లపై జాగ్రత్తగా ఉండాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి.సురేష్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక స్వామినారాయణ గురుకుల పాఠశాల, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రోడ్లపై వచ్చిపోయే వాహనాలను విద్యార్థులు గమనించి రోడ్డు దాటాలని అన్నారు. కారులో వెళ్ళేవారు సీటుబెల్టు ధరించడం ద్వారా ప్రమాదాలను నివారించుకోవచ్చన్నారు. వాహనాల లైట్లను ఎక్కువ కాంతివంతంగా లేకుండా చూసుకోవాలని చెప్పారు. వాహనాలు యూటర్న్ తీసుకునేటప్పుడు ప్రమాదాలను నివారించడానికి సిగ్నల్ ఇస్తూ, ముందు వెనుక చూసుకొని నెమ్మదిగా వెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ రవాణా అధికారి జయప్రకాష్‌రెడ్డి, ఏ ఆదిత్య, సహాయ వాహన అధికారులు పాల్గొన్నారు.

# అర్హులకే అన్ని పథకాలు అందాలి

## వార్డు కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని పేదల సంక్షేమమే ఏజెండాగా ప్రజాప్రభుత్వం పనిచేస్తుందని 34వ వార్డు కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్ అన్నారు. గురువారం 34వ వార్డులో ప్రజాపాలనలో పేదలకు న్యాయం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లులు తప్పకుండా వస్తాయన్నారు. ఎవరైతే ప్రజాపాలనలో అసలు పెట్టుకోని వారు ఇప్పుడు పెట్టుకుంటే అధికారులు వచ్చి విచారణ చేసి అర్హులకు ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకం అందుతుందన్నారు. ప్రజాపాలన ప్రజల వద్దకే పాలన కాబట్టి ఎవరు కూడా అధైర్యపడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి సాజీద్, వార్డు ఆఫీసర్ స్వేచ్ఛ, బిల్ కలెక్టర్ జానిమియా, తాహెర్, అమర్, సక్కుబాయి, రఘు, రోజా, జమీర్, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



చండూర్, మేజర్‌న్యూస్ : నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని పురస్కరించుకుని "పరాక్రమ దివస్" సందర్భంగా భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ నేతాజీ వీరోచిత పోరాటపటిమ, పరాక్రమాన్ని గుర్తు చేసుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సైన్యాన్ని ఏర్పాటు చేసి, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు బోస్ అని అన్నారు. "పిరికి మాటలు మాట్లాడకండి, వినకండి, ఎదుటివారికి నూరి పోయకండి, మీరు కూడా పిరికి వారవుతారు" అనే నేతాజీ మాటల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ధైర్యంగా ఉండాలని దేశ సేవకు ఎప్పుడూ ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా నాయకులు బోడ ఆంజనేయులు, సామ వెంకట్ రెడ్డి, అన్నెపర్తి యాదగిరి, తడకమళ్ళ శ్రీధర్, సోమ శంకర్, భూతరాజు స్వామి, చెనగాని శేఖర్, విజయ్, వేముల పవన్, సోమ రాజు, సంగెపు సాయి పాల్గొన్నారు.

# డ్రోన్ సహాయంతో టిబి శాంపిల్స్ సేకరణ

అడ్డగూడూర్, మేజర్‌న్యూస్ : యాదాద్రిభువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం చౌళ్ళరామారం గ్రామంలో టిబి లక్షణాలు ఉన్న వారి నుండి డ్రోన్ సహాయంతో శాంపిల్స్ సేకరించి బిబినగర్ ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా అడ్డగూడూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భరత్ రాథోడ్ మాట్లాడుతూ డ్రోన్ సహాయంతో మారుమూళ గ్రామలాలకు వెళ్ళి టిబి లక్షణాలు ఉన్న వారి నుండి శాంపిల్స్ సేకరించి వారికి మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం కొత్త విధానాన్ని తిసుకుకవచ్చిందని అన్నారు. ఈకార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ శారద, సూపర్ వైజర్ సరోజన, మౌనిక, లలిత కుమార్, ఎయిమ్స్ సిబ్బంది విధ్యాసాగర్, నందకిషోర్, డ్రోన్ పైలెట్‌లు, అశావర్కలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి డప్పు ప్రదర్శనను జయప్రదం చేయండి

## – నల్ల చంద్ర స్వామి మాదిగ

భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జనవరి 27న ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాబోయే లక్షడప్పులు వేల గొంతుల జిల్లా స్థాయి డప్పు ప్రదర్శన ను అందరూ జయప్రదం చేయాలని కోరారు. ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతుల సభకు ప్రతి మాదిగ సంకకు డప్పేసుకొని తరలి రావాలి అని కోరారు ఎమ్మార్పియస్ సీనియర్ రాష్ట్ర నాయకులు యంయస్‌పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ. ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 07న హైదరాబాద్‌లో యస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అమలు చేయాలనీ డిమాండ్‌తో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన విజయవంతం చేయాలని అలాగుననే ఈ నెల 27 యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సన్నాహాక ప్రదర్శన ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా జరుగబోతుందని ఈ ప్రదర్శన జయప్రదం కోసం గ్రామ గ్రామాన తరలి రావాలనే పిలుపులో భాగంగా ఆత్మకూర్ (యం) మండలం పల్లెపహాడ్ గ్రామంలో ఎమ్మార్పిఎస్ - ఎంఎస్పీ ఆధ్వర్యంలో డప్పు ప్రదర్శన ప్రచారం నిర్వహించడం జరిగింది. లక్ష డప్పులు వేల గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా సాంస్కృతిక ప్రదర్శనకు ప్రతి మాదిగ ఇంటికి తాళం పెట్టి ఇంటిలో అందరు సంకకు డప్పు వేసుకొని మాదిగల శక్తిని చూపెట్టాలి అని పిలుపు నివ్వడం జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట

## – వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రైతులకు అమలు చేసి అభివృద్ధి పథంలో ముందకు నడిపిస్తుందని, అందుకుగాను రైతులపై ప్రత్యేక చొరవ తీసుకొని రైతులకు ఉపయోగపడే మంచి పథకాలు అమలు చేసిందని ఈ అవకాశాలను రైతులు సద్వినవి చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ యోగ్యమైన భూమి ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు వ్యవసాయ భూములకు సాగునీరు, రహదారులు, మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సూచించారు. గురువారం భువనగిరి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,.. నూతన మార్కెట్ కమిటీ కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రైతాంగానికి కావాల్సిన నిధులు ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రైతులకు మేలు చేసే విధంగా మార్కెట్ యార్డ్ ల అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులతో అన్ని రకాల పంటలు పండించే విధంగా కమిటీ చైర్మన్ లు కష్టపడి పని చేయాలన్నారు. రైతులు ధైర్యంగా వ్యవసాయం చేసుకునేందుకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందన్నారు. మార్కెట్ కమిటీ యార్డ్ లకు గోడౌన్లు, కాంప్లెక్స్,భవనాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన పంటలు ధాన్యం కొనుగోలు సెంటర్లులో అమ్మిన మూడు రోజుల్లోనే రైతులు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. రైతులకు రుణమాఫీ కూడా చేయడం జరిగిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ,.. రైతులకు సేవ చేసే భాగ్యం నూతన పాలకవర్గ సభ్యులకు దక్కిందని,బాధ్యతగా పనిచేసి మార్కెట్ కమిటీ అభివృద్ధి పై దృష్టి పెట్టాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో జిల్లా గణనీయంగా ముందున్నారు. రైతు బాగుంటేనే, గ్రామాల అభివృద్ధి చెందుతాయని తెలిపారు. సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ గా ఇవ్వడం జరిగిందన్నారు. భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకున్న పాలకమండలి పదవులు బాధ్యతతో నిర్వహించి అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. నాలుగు మండలాల్లో అత్యధికంగా వడ్లు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. చెరువులను సాగు నీటితో నింపడం జరిగిందని అన్నారు. రైతులకు రుణ మాఫీ చేయడం కూడా జరిగిందన్నారు. లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, వైస్ చైర్మన్ రాజేష్ పైలెట్, పాలకవర్గ సభ్యులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి హామీని ప్రభుత్వం నెరవేర్చుతుంది

## కొంపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరె విజేందర్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతుందనీ కొంపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరె విజేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అనే నాలుగు సంక్షేమ పథకాలకు అత్యధిక ప్రాధన్యతను ఇస్తూ ఈ నెల జనవరి 26 నుంచి అమలుకు శ్రీకారం చుట్టింది అన్నారు. ఈ నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి శుక్రవారం కొంపల్లి గ్రామంలో జరిగే గ్రామ సభకు హాజరై అర్హత గల ప్రతి ఒక్కరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10:00 గం.ల నుండి జరిగే గ్రామ సభలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ ప్రజలను కోరారు.

# ప్రతిపక్ష పార్టీల మాయలో పడకండి

## యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతిపక్ష పార్టీల మాయలో పడకండి,అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మునుగోడు సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ దశాబ్ద కాలం అధికారంలో ఉండి ఏ ఒక్కరికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వని గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రతిపక్ష నాయకులు ఇవాళ గ్రామ సభలలో ప్రజలను రెచ్చగొడుతున్నారనీ ఆరోపించారు. ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది అన్నారు. దయచేసి అన్ని గ్రామాల ప్రజలు గ్రామ సభలలో అధికారులు చెప్పే విషయాలను పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలనీ కోరారు. ఆరు గ్యారెంటీలతో ప్రజల కళను నెరవేర్చనున్న ప్రజా ప్రభుత్వం అన్నారు. కొంత మంది బీఆర్ఎస్ మరియు ఇతర ప్రతిపక్ష పార్టీ నాయకులు గ్రామసభలలో ప్రజలను రెచ్చగొట్టి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారనీ విమర్శించారు. గ్రామ సభలో లేని ఎజెండాలను లేవనెత్తి ప్రజలని అయోమయానికి గురి చేసి గొడవలకు దారి తీస్తున్నారనీ అటువంటి వారికి ఖబర్దార్ అని హెచ్చరించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు.

## న్యూ డైమెన్షన్ హైస్కూల్ విద్యార్థిని 'పరీక్ష పే చర్చ'

# క్విజ్‌లో మొదటి బహుమతి

## – పులి మామిడి సుచిత్ర సుభాష్ రెడ్డి

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరిలోని కె వి స్కూల్‌లో జరిగిన 'పరీక్ష పే చర్చ' క్విజ్ పోటీలో న్యూ డైమెన్షన్ హై స్కూల్‌లోని 9వ తరగతి విద్యార్థిని ఎ. భవ్య మొదటి బహుమతిని గెలుచుకుంది. ఈ సందర్భంగా, పాఠశాల డైరెక్టర్ పులిమామిడి సుచిత్రా సుభాష్ రెడ్డి , ప్రిన్సిపాల్ ఇనగల శ్వేత , వైస్ ప్రిన్సిపాల్ రూపాలి బిదరి విద్యార్థినిని ఘనంగా అభినందించారు. భవ్య చూపిన ప్రతిభ మరియు కృషికి పాఠశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేసింది. భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# నెల్లికంటి పార్వతమ్మకు నివాళులర్పించిన పాల్వాయి స్రవంతి

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని వెలగలగూడెం గ్రామానికి చెందిన మరియు సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం తల్లి నెల్లికంటి పార్వతమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి గురువారం నెల్లికంటి పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సత్యం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వెలగలగూడెం మాజీ ఉప సర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ సీనియర్ నాయకులు మారగోని అంజయ్య,మేకల ప్రదీప్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ మార్త మోహన్ రెడ్డి, పాల్వాయి వెంకట్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలో శ్రీవారి కళ్యాణ మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : తిరువీధి ఉత్సవ సేవ అనంతరం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు శ్రీవారిని నయనానందకరంగా దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తాం

### – మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మంత్రి ఉత్తమ్ సహకారంతో అర్హులకు అందేలా చూస్తానని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని 15 నుండి 21వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభల్లో ఆయన పాల్గొని మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డితో కలసి సంక్షేమ పథకాలకు లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 నుండి రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, వార్డుల అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు

### – ఎంపిడివో లావణ్య

హుజూర్‌నగ ర్‌రూరల్, మేజర్‌న్యూస్ : అర్హులైన లబ్ధిదారులకే ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అందచేస్తామని ఎంపిడివో లావణ్య తెలిపారు. గురువారం మండల పరిధిలోని గోపాలపురం, సీతారాంపురం, శ్రీనివాసపురం, కరక్కాయలగూడెం గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి అమలు చేయబోయే నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమమ ఇండ్లు పథకాలలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల జాబితాను గ్రామసభలో అధికారులు వివరించారు. కాగా గోపాలపురం జరిగిన గ్రామసభలో పలు పథకాల జాబితాల్లో తమ పేర్లు లేవని గ్రామస్తులు అధికారులను ప్రశ్నించారు.కొద్దిసేపు అధికారులకు, గ్రామస్తులకు వాగ్వాదం చోటు చేసుకుంది. అర్హుల జాబితాలో పేర్లు లేనివారు మరలా దరఖాస్తు చేసుకోవాలని అధికారులను సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జునరెడ్డి, డిటి నాగేందర్, పంచాయతీ కార్యదర్శులు, ఇతరశాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతాయి..

### పథకాల అమలులో పారదర్శకత పాటిస్తాం

### ప్రత్యేకాధికారి అండాలు

కనగల్, మేజర్‌న్యూస్ : అర్హులందరికి సంక్షేమ పథకాలు అందివ్వనున్నట్లు ప్రత్యేక అధికారి అండాలు అన్నారు.గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో ఆమే పాల్గోని మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరి అందేల చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.ఇప్పుడు గ్రామ సభల్లో అర్హుల జాబితను చదివి వినిపిస్తున్నాం ఇదే చివరిది కాదన్నారు.గ్రామ సభల్లో ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్‌కార్డులు,పేర్లు చేర్పులు తదితర అంశాల కొరకు నూతనంగా ధరఖాస్తులను తీసుకున్నారు. ఇదిలా ఉంటే కనగల్, బచ్చన్నగూడేం గ్రామ సభలను జిల్లా ఎస్పీ చర్ చంద్ర పవార్ సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం, డీఎస్పీ శివరాంరెడ్డి,సీఐ వెంకటయ్య, ఎస్ఐ విష్ణుమూర్తి,పంచాయితీ కార్యదర్శులు వీరబాబు, రాజేందర్‌రెడ్డి, ఏఈవో నవీన్, రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## నేరేడుచర్లలో ఆర్‌టివో కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల మున్సిపల్ కేంద్రంలో ఆర్‌టివో కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్, సామాజిక కార్యకర్త సుంకర క్రాంతికుమార్ కోరారు.గురువారం పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన సూర్యాపేట కేంద్రంగా ఉన్న ఆర్‌టివో కార్యాలయం వలన నేరేడుచర్ల మండలంతో పాటు పాలకవీడు, గరిడేపల్లి మండలాలకు సుదూర ప్రాంతంలో ఉండటంతో వాహనదారులకు,ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉన్నందున నేరేడుచర్ల మున్సిపల్ కేంద్రంగా ఆర్‌టివో కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే వేలాది మంది ప్రజలకు అనుకూలంగా ఉంటుందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేరేడుచర్లలో ఆర్‌టివో కార్యాలయం ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## చిల్లేపల్లిలో మూతపడ్డ పశువైద్యశాల

### – పశువైద్యం అందక ఇబ్బంది పడుతున్న రైతులు

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని చిల్లేపల్లి గ్రామంలో ఉన్న గ్రామీణ పశువైద్యశాల సిబ్బంది లేక మూతపడటంతో స్థానిక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిల్లేపల్లి, చింతకుంట్ల, బోడలదిన్నె గ్రామాల రైతులు పశువైద్యం కోసం ఆలగడప పశువైద్యశాలకు వెళ్లాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. అన్ని సౌకర్యాలు ఉన్న ఈ పశువైద్యశాలకు తాళం వేసి ఉంచ టం విచారకరమని రైతులు అంటున్నారు. ఇక్కడ ఒక్కరే ఉద్యోగి ఉన్నారని, గతంలో కొంతకాలం నడిచిన పశువైద్యశాలకు తాళం వేసి ఉంచడంతో రైతులకు అందుబాటులో లేకుండా పోయింది. ఆయా గ్రామాలలో గేదెలు, మేకలు, గొర్రెలు వేల సంఖ్యలో ఉండటం వలన సకాలంలో వైద్యం అందక పశువులు చనిపోతున్నాయని రైతులు తెలిపారు. అన్ని హంగులతో అందుబాటులో ఉన్న ఈ పశువైద్యశాలను మూసివేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూతపడిన పశువైద్యశాలను తెరిపించి ఎప్పటిలాగానే నడించాలని రైతులు కోరుతున్నారు. మండలంలో మొత్తం ఐదుగురు గోపాలమిత్రలు ఉన్నారు. సమయానికి వారు అందుబాటులో ఉండటం లేదన్నారు.

***మండల పశువైద్యాధికారి డాక్టర్ నరేష్ వివరణ :*** ఈ విషయంపై వివరణ కోరగా గతంలో అక్కడ ఉన్న ఉద్యోగి సిమెంట్ ఫ్యాక్టరీ వారు ఇచ్చే జీతంలో పనిచేశారని, ప్రస్తుతం సిమెంట్ ఫ్యాక్టరీ నుండి జీతం రాకపోవడంతో పశువైద్యశాలకు రావడం లేదని తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : అర్హులైన నిరుపేదలు ప్రతి ఒక్కరు ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేసే క్రమంలో జిల్లా కేంద్రంలోని 31వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో గురువారం ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారులు చదివిన జాబితాలో పేర్లు లేనివారు మరల దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ దరఖాస్తుల ప్రక్రియ ఒక్క రోజుతో ఆగదని నిరంతరం కొనసాగుతుందని అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వార్డులో నిజమైన అర్హులను గుర్తించి అందరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. జాబితాలో పేర్లు లేనివారు మరల దరఖాస్తులు చేసుకుంటే అధికారులు పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొండపల్లి దిలీప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు జావీద్, వార్డు అభివృద్ధి అధికారిని కవిత, జ్యోతుల శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

### వార్డు కౌన్సిలర్ అనంతుల యాదగిరి గౌడ్

సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని 29వ వార్డు కౌన్సిలర్ అనంతుల యాదగిరి గౌడ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 29వ వార్డు తాళ్ళగడ్డ వార్డు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు పేదలందరికి అందుతాయన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డులు, ఇందిరా రైతుబరోసాలను వార్డు ప్రజలు గతములో దరఖాస్తు చేసుకోనివారి, జాబితాలో లేనివారు మరల దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మాజీ మంత్రి, సూర్యాపేట నియోజక వర్గ ఇంచార్జి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోధర్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికి అండగా ఉంటుందని, అందరికి సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతుల నాగరాజు, నర్సింగ్ మహేష్, నాగరాజు, వార్డు ఆఫీసర్ వసుంధర్, ఆర్పీలు, అంగన్‌వాడీ టీచర్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ : విద్యుత్ శాఖలో వివిధ హోదాలలో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులను కన్వర్షన్ అమలు చేయాలని టీఆర్ కెవిఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌బాబు, కంపెనీ కమ్ డిస్టిక్ సెక్రటరీ మల్లికార్జున్, జిల్లా అధ్యక్షులు విశ్వనాథచారి, డివిజన్ సెక్రటరీ తోట శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం వద్ద ఆర్టిజన్లు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి నాలుగో రోజుకి చేరుకున్నాయి. ఆర్టిజన్ ఉద్యోగులకు మద్ధతుగా వారు దీక్షలో పాల్గొని ఉద్యోగులకు మద్ధతు ప్రకటించి మాట్లాడారు. ఈనెల 25 వరకు జరుగుతున్న ఆర్టిజన్ ఉద్యోగుల సమ్మెలో రాష్ట్రవ్యాప్తంగా 20వేల మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారని అన్నారు. ఎన్నికలకు ముందు ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్టిజన్ల జిల్లా కన్వీనర్ కొండా నకులుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌కెవిఎస్ నాయకులు భరత్, రాజేష్‌కన్నా, శ్రీనివాసరావు, ఆర్టిజన్స్ నాయకులు ఎన్నమల్ల నరేందర్, మేడి మారయ్య, చినపంగి తిరపతయ్య, ముసిగుంపుల యాకయ్య, దయాకర్ రెడ్డి, హరిదాస్యం సత్యబాబు, అక్కినపల్లి శ్రీశైలం, దాసరోజు రవీంద్రాచారి, నాగమణి, దీప్తి, శివలీల, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుంది

### మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్

సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీని కూడా సరిగా అమలు చేయకుండా సర్వేలు, సమావేశాల పేరుతో కాలయాపన చేస్తుందని జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని 26వ వార్డులో ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు నిర్వహించిన వార్డు సభలో కౌన్సిలర్ నిమ్మల స్రవంతితో కలిసి పాల్గొని మాట్లాడారు. ప్రజాపాలనలో చాలా మంది అర్హులు దరఖాస్తు చేసుకున్నారని వారి పేర్లు జాబితాలో లేవన్నారు. జాబితాలో లేనివారు మరల దరఖాస్తులు చేసుకునేందుకు దరఖాస్తు ఫారాలు కూడా అందుబాటులో లేవని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లపాటి అప్పారావు, ఉపేందర్, మున్సిపల్ వార్డు అధికారులు, అర్పీలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

### వార్డు కౌన్సిలర్ జహీర్

సూర్యాపేట, మేజర్‌న్యూస్ : ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని 32వ వార్డు కౌన్సిలర్ జహీర్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో గురువారం 32వ వార్డు సభ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన వారందరూ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయబరోసా, ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొనుటకు, ఇంటి స్థలం కొరకు, రైతుబరోసా వంటి పథకాలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గునగంటి వంశీ, మండారి డేవిడ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, వార్డు ఆఫీసర్ ఉమారాణి, ఆదినారాయణ, సతీష్, ఆర్‌పి లక్ష్మమ్మ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## జాబితాలో పేరు లేని వారు ఆందోళన చెందవద్దు

అడ్డగూడూర్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న రైతుభరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని అడ్డగూడూర్ ఎంపిడివో శంకరయ్య అన్నారు. మండలంలోని కంచనపల్లి, లక్మిదేకాల్వ, కోటమర్తి, కొండంపేట, కోటమర్తి, అడ్డగూడూర్, గ్రామాలల్లో ప్రజాపాలన గ్రామసభలూ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అర్హత ఉండు జాబితాలో పేరు లెని వారు ఆందోళన చెందవద్దని అనాన్నరు. జాబితాలొ పేరు లెని వారు ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ప్రేమలత, సీనియర్ అసిస్టెంట్ నగేష్,కార్యదర్శి నరేష్, శివయ్య, సైదులు, సాగర్, రాంరెడ్డి, అండాలూ, వినోద,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సూర్య



# గ్రామ సభ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ



చివ్వెంల, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభ కార్యక్రమాలకు పోలీసు బందోబస్తు కల్పనలో భాగంగా జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ చివ్వెంల మండల పరిధిలోని మున్యానాయక్ తండ గ్రామంలో గురువాకం గ్రామసభ కార్యక్రమం నిర్వహణను, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమం గురించి గ్రామసభ నిర్వహణ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభ కార్యక్రమాలలో భాగస్వామ్యమై పోలీసు బందోబస్తు కల్పిస్తున్నామన్నారు. గ్రామసభలో పాల్గొన్న ప్రజలతో మాట్లాడారు. ప్రజలు అధికారులకు సహకరించాలని సూచించారు. లబ్ధిదారులుగా ఎంపిక కానివారు ఆందోళన చెందకుండా గ్రామసభ అధికారులకు మరల దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే అక్కడ ఉన్న అధికారులకు తెలుపాలని, అవసరమైన ఫిర్యాదులు, దరఖాస్తులు ఇవ్వాలన్నారు. గ్రామసభలు ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానంగా ఉపయోగపడతాయన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం పథకాల గురించి తెలుసుకోవాలన్నారు. ఎవరైనా ప్రభుత్వ పథకాలు ఇప్పిస్తామని చెపితే అలాంటి వారి మాయమాటలు నమ్మి డబ్బులు ఇవ్వవద్దని కోరారు. అపరిచి తులు ఎవరైనా ప్రభుత్వ పథకాలు అంటూ ఫోన్ చేసినా, మొబైల్‌కు వచ్చే బ్లూ లింక్స్, మెసెజ్‌లను అనుసరించవద్దన్నారు. వ్యక్తిగత వివరాలు చెప్పవద్దని సూచించారు. ఇలాంటి వాటి సమాచారం పోలీసు వారికి ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో ఎవరైనా చట్టఉల్లంగన చర్యలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో యువత ఆదర్శంగా ఉండాలన్నారు. చెడు అలవాట్లకు లోనవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామసభ నిర్వహణ అధికారులు, సూర్యాపేట డిఎస్పీ రవి, సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, చివ్వెంల ఎస్సై మహేశ్వర్ పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు ప్రారంభం

మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని రేవూరు గ్రామంలో 320 రన్నింగ్ మీటర్ల పొడవైన సిమెంట్ రోడ్డును జువారి సిమెంట్ వేయడం జరిగింది. గురువారం సిమెంట్ రోడ్డును జువారి సిమెంట్ ప్లాంట్ హెడ్ బి.ఎన్.బి.రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు బి.ఎన్.బి.రావును శాలువాతో సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో సిమెంట్ కంపెనీ హెచ్.ఆర్ హెడ్ పద్మాసింగ్‌పాటిల్, సిఎస్‌ఆర్ సీనియర్ మేనేజర్ లుగేంద్ర పిళ్ళై, గ్రామ కార్యదర్శి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# వాడివేడిగా తిరుమలగిరి మున్సిపల్ సమావేశం

**సమావేశం నుండి బిఆర్ ఎస్ వాకౌట్**

**కమీషన్‌ల కోసమే కొత్త వాహనాల కొనుగోలు?**

**కౌన్సిలర్ల బిల్లుల సంగతేంటి?**

**మళ్ళగుల్లాలు పడుతున్న కౌన్సిలర్లు**

**దగ్గరపడుతున్న కౌన్సిలర్ల్ పదవికాలం**

**ముగిసిన అఖరి సర్వసభ సమావేశం**




తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : మున్సిపాలటి కమిటిల సమయం దగ్గర పడుతున్న కొద్ది కౌన్సిలర్ గుండెల్లో ఆందోళనలు మొదలయ్యాయి. గురువారం తిరుమలగిరి మున్సిపాలిటి కార్యాలయంలొ మున్సిపాల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు అధ్యక్షతన స్వర్వ సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాం వాడివేడిగా జరిగింది. కౌన్సిలర్‌ల పెండింగ్‌లొ ఉన్న బిల్లులపై వాదోపవాదనలు జోరుగా జరిగాయి. మున్సిపాలిటిలొని వాహనాలు రిపేరులొ ఉన్నాయని వాటికి నెలకు 99 వేల రూపాయలు కేటయించిన వారిని రిపేరు చేయించకపోగా కమీషన్‌ల కోసమే కొత్త వాహనాలు కొనుగోలు చేశారని బిఆర్‌ఎస్ కౌన్సిలర్‌లు ఆరోపించారు.ఒకవైపు మున్సిపల్ సిబ్బందికి జీతాలూ సమయానికి ఇవ్వకపొవడం జరుగుతుంటే పదవి కాలం అయిపోతుందనే హాడవుడితో లెని బిల్లు సృష్టించి ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని ఆరోపించారు. మరో వైపు కౌన్సిలర్‌ల జీతాలు పెండింగ్‌లొ ఉన్నాయని, చెత్త సేకరణ వాహనాలు రిపేరులొ ఉండి వార్డులలోకి రాక వార్డులు దుర్వాసనను తలపిస్తునాన్నయన్నారు. తప్పుడు బిల్లుల నిరసిస్తు బిఆర్‌ఎస్ కౌన్సిలర్‌లు వాకౌట్ చేస్తున్నామని అన్నారు. అనంతరం బిఆర్‌ఎస్ కౌన్సిలర్‌లు మీడియా సమావేశంలో మాట్లాడుతూ బిల్లుల కోసం కాంగ్రెస్ కౌన్సిలర్‌లు ఒకరినొకరు వాదోపవాదనలు చేసుకుంటున్నారని, నిధులు తక్కువ వాచ్చాయంటు గోలచేస్తునాన్నరని అన్నారు. తిరుమలగిరి మున్సిపాలిటి పాలన అస్తవ్యస్తంగా తయారయిందని ఆరోపించారు.

**కొత్త వాహనాలను ప్రారంబించిన మున్సిపల్ చైర్మన్**

కోటిరూపాయలతో మున్సిపాల్టి పారిశుద్ధ్య వాహనాలు కొనుగోలు చేశామని తిరుమలగిరి మున్సిపాలిటి చైర్మన్ శాగంటి అనసూయ రాములు అన్నారు. మున్సిపాలిటి అభివృద్ధి కోసం జేసిబి, డీజర్, ట్రాక్టర్‌ఇ రెండు చెత్త సేకరణ వాహనాలు కొనుగోలు చేశామని అన్నారు. ప్రజా అవసరాల నిమిత్తం కౌన్సిలర్ల్ అఖరి సమావేశమ నిర్వహించామని అన్నారు. నాకు సహాకరించిన తోటి కౌన్సిలర్‌లకు,అధికారులకు ప్రత్యేక ధన్యవాధలు తెలిపారు. ఈకార్యక్రమంలో కమిషనర్, కౌన్సిలర్‌లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు : కలెక్టర్

**నల్గొండ జిల్లా బ్యూరో**



ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, వేములపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను, అవుట్ పేషెంట్లు, ఇన్ పేషెంట్లు రిజిస్టర్‌లను, డెలివరీల రిజిస్టర్ను తనిఖీ చేశారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు జరిగేలా చూడాలని, అలాగే ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావాలని, లేనట్లయితే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు .ప్రతిరోజు ఎంత మంది రోగులు ఆసుపత్రికి వస్తున్నది? ఎలాంటి జబ్బులతో వస్తున్నది? ఆమె అడిగి తెలుసుకున్నారు. అంతేగాక ఆసుపత్రిలోని సౌకర్యాలను పరిశీలించిన అనంతరం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారితో మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, ఆసుపత్రులను సీజ్ చేస్తామని, అంతేగాక అలా చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షించడం జరుగుతుందని హెచ్చరించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు అన్ని రకాల సౌకర్యాలు అందించాలని, ముఖ్యంగా ప్రసవాలకు సంబంధించి హైరిస్కు కేసులను జాగ్రత్తగా చూడాలని, అవసరమై న కష్ట సమయంలో మాత్రమే ఏరియా ఆసుపత్రికి పంపించాలని, అవసరం లేకున్నా పంపించకూడదని తెలిపారు.

- పాలేరుకు గోదావరి జలాలు
- పాలేరు నుండి మోతే మండలానికి నీళ్లు అందిస్తాం
- కోదాడ నియోజకవర్గం ప్రజల కోసం అభివృద్ధి కోసం 24 గంటలు మా ఆలోచన.
- కోదాడకు రైల్వేలైన్‌కు నిరంతర కృషి చేస్తున్నాం
- కోదాడ మార్కెట్ అభివృద్ధికి ప్రణాళికలు
- మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు.

# పార్టీ సేవలకు గుర్తుగానే పదవులు





కోదాడ, మేజర్‌న్యూస్ : పార్టీ కోసం నిరంతరం సేవలు అందించే వారికి పదవులు వస్తాయని అందుకు నిదర్శనం కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకమైనని భారీ నీటిపారుదల పౌరసరపాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు అన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గ ప్రజల క్షేమం కోసం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రిగా నేను 24 గంటలు ఆలోచిస్తున్నామని తెలిపారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రస్తుతం ప్రమాణ స్వీకారం చేసిన పాలకవర్గం ఇతర మార్కెట్ కమిటీలను సందర్శించి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌ల సూచనలు తీసుకొని ఏమి కావాలో తనకు అందజేస్తే వాటిని మంజూరు చేసి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పాలేరు రిజర్వాయర్‌కు అదనపు నీళ్లు ఇచ్చి అక్కడనుండి లిఫ్ట్ ద్వారా నీళ్లు తీసుకువచ్చి మోతే మనలాన్ని సస్యశ్యామలం చేస్తామని తెలిపారు. ఇందుకోసం పాలేరుకు గోదావరి జలాలను రప్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. కోదాడకు రైల్వేలైన్ సాధించేందుకు గత కొంతకాలంగా నిరంతర కృషి జరుగుతుందన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పటినుండి నాటి వరకు కేంద్రం మంత్రులతో చర్చలు జరిపి హైదరాబాదు నుండి విజయవాడకు వరకు ఆరు లైన్ల రహదారికి అనుమతి సాధించి, విస్తరణకు పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు. గత ప్రభుత్వంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ దళితులకు రిజర్వేషన్ అయితే గత పాలకులు దానిని నింపకుండా దళితులకు అన్యాయం చేశారని అన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరావు సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చంద్రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచులు ఎర్నేని వెంకటరత్నం బాబు, పారా సీతయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరావు, చింతలపాటి శ్రీనివాసరావు, జబ్బార్, అల్తాఫ్ హుస్సేన్, నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ ఎస్కే బషీర్‌తో పాటు అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు స్థానిక కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.

# భరతజాతికి మణిపూస మన నేతాజీ

### - చినుకని యువరాజు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : భరతజాతికి మణిపూస నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని భారత్ వికాస్ పరిషత్ కొమరం భీం శాఖ సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని పంతంగి గ్రామంలో స్వాతంత్ర సమర యోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని పరిష్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం ఒకరి ఇచ్చే బిక్ష కాదు,యుద్ధం చేసి సాధించుకోవాల్సిన హక్కు అని ఎలుగెత్తి చాటిన నాయకుడు నేతాజీ అని కొనియాడారు. భారతీయుల సైన్యం ఆజాద్ హింద్ ఫౌజ్ ఇండియన్ నేషనల్ ఆర్మీ స్థాపించి శిక్షణ ఇచ్చి జైహింద్ అనే ఉత్తేజపూరితమైన నినాదాని, మొట్టమొదటి స్వాతంత్ర భారత ప్రభుత్వాన్ని అండమాన్ లో ఏర్పాటు చేసిన ఘనత నేతాజీ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బోయ ఇందిరా సంజీవ, సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్,దూడల బిక్షం,అంతటి వేణు, బర్మ లింగస్వామి, కడగంచి కొండయ్య,బొమ్మల లక్ష్మయ్య,బాతరాజు వెంకటేష్, మిర్యాల సంతోష్, బొమ్మల వెంకటేష్,నాటి శివ, మార్గం వెంకటేష్,తోర్పునూరి దయాకర్,శ్యామల మహేష్, పంతంగి మాధవాచారి,అంతటి నరేష్, రాజేష్ ప్రజలు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతికే ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు

### – కౌన్సిలర్ బండమీది మల్లేష్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పేదల అభ్యున్నతికి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని 3వ వార్డు కౌన్సిలర్ బండమీది మల్లేష్ అన్నారు. ఈ మేరకు గురువారం చౌటుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని 3వ వార్డు లింగోజిగూడెం వార్డు కార్యాలయంలో ప్రజా పాలన వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులందరి జాబితాను ప్రత్యేక అధికారి శ్రీశైలం చదివి వినిపించారు. ఈ కార్యక్రమనికి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్ పాల్గొని మాట్లాడారు. గ్రామ సభలను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ పిట్టల లింగయ్య, వార్డ్ ఆఫీసర్ నాగరాజు, నాయకులు ఎర్రగోని లింగస్వామి, నరసింహ, కళ్లెం దయాకర్ మందూరు సురేష్ తొర్పునూరి శ్రీకాంత్ గౌడ్ తదితర ఇందిరా కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళులు

### సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ లింగోజిగూడెం నందు గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు. నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. స్వతంత్ర భారతావని కోసం ఆయన చేసిన పోరాటం అనన్య సామాన్యమని కీర్తించారు. దేశం కన్నా ఏదీ మిన్న కాదు అని చెప్పిన ఆ యోధుని స్ఫూర్తి ఎప్పటికీ అనుసరణీయమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చినుకని యువరాజు, బోయ సంజీవ, దాచేపల్లి వెంకటరమణ, రాములు కటకం నరసింహ, దాచేపల్లి శ్రీమన్నారాయణ, బాతరాజు వెంకటేశం, ఊర్మిల, రేణుక, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సహాయం

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : అనారోగ్యంతో చనిపోయిన తన చిన్ననాటి స్నేహితుడు కుటుంబానికి తోటి స్నేహితులు గురువారం 33 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉడుగు నాగరాజ్, వర్కాల వెంకటేష్, కేతరాజు మల్లేష్, బెడదాం లింగస్వామి, గ్యార సుధాకర్, ఊదరి వెంకటేష్, దాసరి నరేందర్, అంతటి శివలింగం, డౌల తిరుమలేష్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన 17వ వార్డులో వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి దీప అర్హులందరి జాబిత చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రజా పాలన గ్రామసభలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్,ఐ ఎన్ టి యు సి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చింతల సాయిలు, పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్,వీరమల్ల సత్తయ్య,షాది ఖానా చైర్మన్ కరీం,ఎండి హన్నుబాయ్,గంగా రాములు,సుక్క మనీ చరణ్,యూసుఫ్, ఖయ్యుమ్ పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమం అందజేయడమే లక్ష్యం

### – పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పేద ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పనులు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగొని మౌనిక రమేష్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గురువారం 17వ వార్డు గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగొని మౌనిక రమేష్ గౌడ్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందజేయాలని సంకల్పంతో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, వార్డు కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ తదితర ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగ చేసుకోవాలి

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం 19వ వార్డులో వార్డు గ్రామ సభకు స్థానిక కౌన్సిలర్,మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అర్హులైన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లులు అర్హులందరి జాబిత వార్డ్ స్పెషల్ ఆఫీసర్ రవీందర్ చదివి ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి హాజరయ్యారు. వార్డు ఆఫీసర్ శ్రీలత, నాయకులు అంజిరెడ్డి, సత్యనారాయణ, మొగుదాల రమేష్, హన్నుబాయి, గోవిందారాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ

### – యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ప్రజా పాలన గ్రామసభలను పరిశీలించి దారి మధ్యలో తిరిగి వెళుతుండగా చౌటుప్పల్ ఏరియా ఆసుపత్రిని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చౌటుప్పల్ ఏరియా ఆసుపత్రిలో ఇన్ పేషన్స్ తక్కువగా ఉన్నారని అన్నారు. ప్రసవాలు తక్కువగా అవుతున్నాయని తెలిపారు. సుమారు 100 గాను 30 మంది పేషెంట్స్ ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి అంటే నమ్మకం కలిగి ఉండాలని అన్నారు. సాధారణ ప్రస్వాల ద్వారానే ఆరోగ్యం సరిగ్గా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేసే వైద్యులు సాధారణ ప్రసవాలకే మొగ్గు చూపుతారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రూపాయి ఖర్చు లేకుండా ప్రసవం చేస్తుంటే, వేలకు వేలకు గాను ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తున్నారని అన్నారు. అనంతరం నూతనంగా నిర్వహిస్తున్న ఆసుపత్రి భవనాన్ని పరిశీలించగా వారితో మాట్లాడుతూ ఆరు నెలల్లో పూర్తి చేస్తారని తెలిపారు. ఇక్కడే సీఈ,ఎస్సీలతో రివ్యూ మీటింగ్ పెడతానని అన్నారు. జాతీయ రహదారికి దగ్గరలో ఉన్న చౌటుప్పల్ లో ఈ వైద్యశాల గొప్ప వైద్యశాల అవుతుందని అన్నారు. పరిశీలనలో భాగంగా చాలావరకు వైద్యులు సమయపాలన పాటించడం లేదని తెలిపారు. కనీసం యునాని, హెూమియో వాటిలలో అందుబాటులో ఉండాలని అన్నారు. తప్పని పరిస్థితి అయితే కానీ ఆసుపత్రికి గైర్హాజరు కావద్దని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి పేషంట్స్ రావాలంటే సమయపాలన పాటించినట్లయితే ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని తెలిపారు. హాజరు పట్టిక పరిశీలించగా ఈరోజు సమయపాలన పాటించని వైద్యులపై షోకాజు నోటీసులు జారీ చేశారు. సరైన సమాధానం చెప్పినట్టయితే సస్పెన్షన్ వేటు పడుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో శ్యాంసుందర్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మండలంలోని చిన్న కొండూరు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన గ్రామసభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి అర్హులందరి జాబిత చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహశీల్దార్ సిధార్థ పాల్గొని మాట్లాడారు.ఎలాంటి ఆందోళన చెందవద్దని అర్హులందరికీ లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బక్క శ్రీనాథ్, గుడ్డేటి యాదయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ మండలంలోని మందోల్ల గూడెం గ్రామపంచాయతీ (తూర్పు గూడెం సప్పిడొల్ల గూడెం) ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు నల్ల నరేందర్ రెడ్డి, సప్పిడి దామోదర్ రెడ్డి, బోరేం లావణ్య వెంకట్ రెడ్డి, బోరం శేఖర్ రెడ్డి, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ 24వ మండల మహాసభ

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండల కేంద్రంలోని షాదీఖానాలో ఎస్ఎఫ్ఐ 24వ మండల మహాసభ మండల అధ్యక్షులు బర్రె రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం మారుతున్న గాని చౌటుప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కలగాలని మిగిలిపోయిందని ఏర్పాటు చేయకపోతే జిల్లా మంత్రులను అడ్డుకుంటామని వారు డిమాండ్ చేశారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా దాసరి ప్రకాష్ తిగుల శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పల్లె శివకుమార్, బోదాసు నరేష్, గంగాదేవి సైదులు మోహన్, శ్రవణ్,నగేష్ కిషోర్ పాల్గొన్నారు.

# రసభసగా గ్రామసభ

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలంలోని పీపల్ పహాడ్ గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ గురువారం నిర్వహించారు. సందర్భంగా ప్రత్యేక అధికారి లబ్ధిదారులందరి జాబితా చదివి వినిపిస్తుండగా అడ్డుకున్నారు. మహిళలు మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన 2,500 అమలు చేయడం లేదని వాపోయారు. గ్రామస్తులు అధికారులు మాట్లాడుతుంటే పూర్తిగా సభను అడ్డుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీనివాస్, నాగరాజు నాయకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ప్రజా పాలనలో భాగంగా 10వ వార్డు గ్రామసభ గురువారం నిర్వహించారు. ఈ సభను అదనపు కలెక్టర్ గంగాధర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అధికారులను ప్రజా పాలన జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడారు. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా, చూడాలని తెలిపారు. ఆందోళన చెందవద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొడిడే అరుణ బాలకృష్ణ, కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డితదితర నాయకులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

### డిఈఓ అశోక్

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులను సంసిద్ధులను చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఉపాధ్యాయులను కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ డైరీని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఈఓ అశోక్ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలలో తెలంగాణలోనే సూర్యాపేట జిల్లా మొదటి స్థానం సాధించుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులకు అవసరమగు జివోలతో డైరీని పొందుపరిచిన టిపిటియు నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శ్రీనివాస్, కడపర్తి శ్రీనివాస్ నాయుడు, కల్లూరి నాగయ్య, బచ్చుపల్లి శంకర్‌రావు, ముంతా శ్రీనివాస్, గునగంటి కృష్ణయ్య, సుభాష్‌చంద్రబోస్, వి శ్రీనివాస్ రెడ్డి, బత్తుల ఉపేందర్, ఎస్ రమేష్, కాసర్ల వెంకన్న, ఎం ఉదయ్‌కుమార్, హరికృష్ణ, పాపయ్య, సోమయ్య, నాగరాజు, విజయ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.